కర్నూలు | నంద్యాల
వార్త
16 డిసెంబర్ , 2023 శనివారం పేజీలు 4

రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు పేదలకు ఎంతో లబ్ది..

- ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

ఆళ్లగడ్డ, డిసెంబరు 15, ప్రభాతవార్తః
రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతో పేదలకు ఎంతో లబ్ది చేకూరిందని ఆ ఆనందం ప్రజల ముఖాల్లో చూశానని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం ఆళ్లగడ్డ మండల పరిధిలోని ఓబులం పల్లె గ్రామంలో గడప గడపకు మనప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. జగనన్న సంక్షేమ పథకాలను వివరిస్తు గడప గడపకు తిరిగి లబ్దిదారులకు జాబితాను అందజేశారు. స్థానిక సమస్యలపై ఎక్కడికక్కడ నిర్ణయాలు

తీసుకుంటూ సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను అదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో ఎన్నడు కనివీని ఎరగని రీతిలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందేవిధంగా చూస్తామన్నారు. కులం, మతం, పార్టీలు, వర్గాలు చూడకుండా అర్హులైన అందరికి లబ్దిచేకూరేలా పథకాలు అందించామన్నారు. ఇన్ని మంచి కార్యక్రమాలు చేసిన జగనన్నను మనమందరం తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, వైసీసీ కన్వీనర్ విశ్వనాథ్‌రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, అయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సమ్మెపై.. ప్రభుత్వం ఉక్కుపాదం..!

- అంగన్‌వాడీ ఉద్యమంపై రూట్ మార్చిన సర్కార్..
- తాళాలు పగులగొట్టి నిర్వాహణ..
- సచివాలయ సిబ్బందికి అంగన్‌వాడీల బాధ్యతలు..

కోసిగి, డిసెంబరు 15, ప్రభాతవార్త
గత నాలుగు రోజులుగా అంగన్‌వాడీలు చేస్తున్న నిరావధిక సమ్మె విచ్ఛన్నమైంది.. తమ డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు సమ్మె కొనసాగిస్తున్నారు.. ఈ నేపథ్యంలో బాలింతలు, పసిపిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాలలోని విద్యార్థులకు అందాల్సిన పౌష్టికాహార సరఫరా నిలిచిపోయింది.. దీనిపై ప్రభుత్వం స్పందించింది.. అంగన్‌వాడీ కేంద్రాల తలుపులు తెరిచి ప్రభుత్వం సరఫరా చేసిన పౌష్టికాహారాన్ని లబ్దిదారులకు వెంటనే పంపిణీ చేయాల్సిందిగా కలెక్టర్‌లకు ఉత్తర్వులు జారీ చేసింది.. దీంతో కలెక్టర్లు బరిలోకి దిగారు.. అంగన్‌వాడీ కేంద్రాల తాళాల్ని తెరిపించి బాధ్యతల్ని సచివాలయ సిబ్బందికి అప్పగించారు..

• వివరాలు 2లో

కౌలు రైతులకు ఋణాలు ఇవ్వండి - జేసీ మౌర్య

కౌలు రైతులకు విరివిగా ఋణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, పాణ్యం శాసన సబ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు, డిసెంబరు 15, ప్రభాతవార్త :
కౌలు రైతులకు సకాలంలో ఋణాలు మంజూరు చేసేలా వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు, బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకర్లు ఋణాలు మంజూరు చేసే సమయంలో ఒరిజినల్ పట్టాదారు పాసు పుస్తకం లేకపోయినప్పటికీ ఎలక్ట్రానిక్ పాస్ బుక్ ఆధారంగా కూడా ఋణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎల్డిఎంను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించిన మొబైల్ అంబులెన్సులను గ్రామాల్లో ఎక్కువ శాతం తిరిగేలా చర్యలు తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. పాణ్యం శాసనసబ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఋణాల మంజూరులో చిన్న టేకూరులోని బ్యాంకులో పొదుపు సంఘాల నాయకులు చెబితేనే ఋణాలు మంజూరు చేసే అవకాశం ఉందని అలా కాకుండా పొదుపు సంఘాల సబ్యులు వెళ్ళినప్పుడు కూడా

ఋణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎల్డిఎం ను కోరారు. అదే విధంగా రీసర్వేకు సంబంధించి రైతులకు వారి పంట పొలాల సర్వే పట్ల చాలా అపోహలు ఉన్నాయని వాటిని నివృత్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కోరగా, సదరు అంశం పై సమావేశం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పిఎల్.వరలక్ష్మి, ఏపిఎంఐపి పిడి ఉమాదేవి, సివిల్ సప్లైస్ డిఎం షర్మిల, పశు సంవర్ధక శాఖ అధికారి డా.రామచంద్రయ్య, కెడిసిసి బ్యాంకు సిఈఓ రామాంజనేయులు, ఎల్డిఎం రామ చంద్రరావు, నాబార్డు డిడిఎం సుబ్బారెడ్డి, మార్కెటింగ్ ఏడి నారాయణమూర్తి, మార్క్ ఫెడ్ తదితర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి

మంత్రాలయం, డిసెంబర్ 15, ప్రభాతవార్త:
టిడిపి అధినేత చంద్రబాబు నాయుడిని మంత్రాలయం ఇంఛార్జ్ తిక్కారెడ్డి రాజధాని అమరావతిలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. తిక్కారెడ్డితో చంద్రబాబు నియోజకవర్గ అంశాలపై సమీక్ష నిర్వహించారు. రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని తిక్కారెడ్డిని కోరినట్లు తెలిసింది. నియోజకవర్గ పరిస్థితులపై కూలంకశంగా చర్చించారు. ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని తిక్కారెడ్డికి సూచించారు. వీరివెంట బిసిసెల్ నియోజకవర్గ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, యువనాయకులు కృష్ణమోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ప్రాణత్యాగం

నంద్యాల క్రైం, డిసెంబరు 15, ప్రభాతవార్తః
ఆంధ్రప్రదేశ్ అవతరణకు ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని అందుకే ఆయన అమరజీవి అయ్యారని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి కొనియాడారు. శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు ఆమరణ దీక్ష చేసి ప్రాణాలు అర్పించి అమరజీవి, మహాపురుషుడు, ఆంధ్రులకు బాషా ప్రవక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడన్నారు. మహాత్మగాంధీ బోధించిన సత్యం అహింసా, హరిజనోద్ధరణ అనే అశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు అన్నారు. 1901 మార్చి 16 గురువయ్య, మహాలక్ష్మమ్మ దంపతులకు పొట్టి శ్రీరాములు జన్మించారని 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారని తెలిపారు. 1941-42 సంవత్సరంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొడం వల్ల మూడు సార్లు జైలుకు వెళ్లారు. ప్రచురింపబడిన ఆంధ్ర ఉద్యమ కమిటీ ఫర్ హిస్టరీ అఫ్ ఆంధ్రమూమెంట్ అధ్యాయనంలో పొట్టి శ్రీరాములు మహాత్మగాంధీల మధ్య అనుబంధం ఏర్పడిందని తెలిపారు. సబర్మతి ఆశ్రమంలో శ్రీరాములు సేవా చారిత్రాత్మకమైనది ప్రేమ, వినయం, సేవా, నిస్వార్థతలు మూర్తిభవించిన స్వరూపమే శ్రీరాములని సత్యాన్ని అహింసను అరాధించే ప్రేమ మూర్తి అని గుర్తుచేశారు. ప్రభుత్వం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు దిశకు ముఖ్యపాత్ర పోషించారన్నారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జి వెంకటరాముడు, ఆర్మీ రిజర్వు పోలీస్ డిఎస్పీ రంముని, రిజర్వు ఇన్‌స్పెక్టరు సుధాకర్, శ్రీనివాసులు, ఆర్ఎస్ఐలు, ఎఆర్ సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

పెద్దమొత్తంలో.. కర్ణాటక మద్యం స్వాధీనం..!

- రూ.4 లక్షల మద్యం పట్టివేత
- 80 బాక్సులు,ఓ వాహనం అదుపులోకి
- ఐదుమందిపై కేసు నమోదు

మాధవరం(మంత్రాలయం), డిసెంబర్ 15, ప్రభాతవార్త:
మండల పరిధిలోని మాధవరం అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద పెద్దమొత్తంలో కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్‌సిఐ జయరాం

2లో

వికసిత్ భారత్ సంకల్పయాత్రకు కేంద్ర మంత్రి చౌహాన్

: ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ మౌర్య సమీక్ష

కర్నూలు, డిసెంబరు 15, ప్రభాతవార్త :
ఈ నెల 16వ తేదీన కోడుమూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో కేంద్ర మంత్రి దేవుసిన్హ్ చౌహాన్ పాల్గొంటున్న నేపథ్యంలో ఏర్పాట్లను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య అదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రబుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలలో అవగాహన కల్పించడానికి, అర్హులై ఉండి సంక్షేమ పథకాల్లో లబ్ధి పొందని

వారు ఉంటే వారిని నమోదు చేసే విధంగా కేంద్ర ప్రబుత్వం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని నవంబర్ 25 వ తేదీన ప్రవేశపెట్టారని, ఈ కార్యక్రమాన్ని కర్నూలు జిల్లాలో ఉన్న 484 గ్రామపంచాయతీలలో నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని ఇప్పటివరకు 137 గ్రామ పంచాయతీలలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు.. ఇందులో భాగంగానే ఈ నెల 16 వ తేదీన కోడుమూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమంలో కేంద్ర మంత్రి దేవుసిన్హ్ చౌహాన్ పాల్గొననున్నారని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు లైవ్ టెలికాస్ట్ నుండి ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నారన్నారు. ఈ కార్యక్రమం లైవ్ స్క్రీనింగ్ కర్నూలు ఆర్డీఓ , జిల్లా పరిషత్ సీఈఓ, సమాచార శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి లైవ్ స్క్రీనింగ్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వికసిత్ భారత్ సంకల్పయాత్రలో కర్నూలు జిల్లా ఎంత మాత్రం పురోగతి సాధించిందనే వివరాలను సిద్ధం చేయాలని సిపిఓ ని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.. కార్యక్రమంలో సిపిఓ హిమప్రభాకర్ రాజు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూలు ఆర్డీవో హరిప్రసాద్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

క్రీడలతో శారీరక ధృడత్వం..!

- జిల్లాస్థాయి షటిల్ టోర్నమెంటు ప్రారంభం
- మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ

ఆళ్లగడ్డ, డిసెంబరు 15, ప్రభాతవార్తః
క్రీడలు వ్యాయామంలతో శారీరక ధృడత్వం వస్తుందని, శారీరక ధృడత్వంలో మైండ్ చురుగ్గా పనిచేస్తుందని మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ అన్నారు. ఈనెల 16న మాజీ ఎమ్మెల్యే దివంగత భూమా శోభానాగిరెడ్డి మరియు భూమా అఖీల ప్రియ భార్గవ్‌రాం నాయుడుల కుమారుడు భూమా వీరనాగిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా 15, 16 తేదిల్లో స్థానిక బిబిఆర్ ఇండోర్ స్టేడియంలో కాంట్రాక్టర్, అడ్వకేట్ డి దస్తగిరి అధ్వర్యంలో నిర్వహించు నంద్యాల జిల్లాస్థాయి షటిల్ టోర్నమెంటుకు ముఖ్య అతిథులుగా మాజీమంత్రి భూమా అఖీల ప్రియ, యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి భార్గవ్‌రాం నాయుడులు హాజరయి టోర్నమెంటును ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డలో క్రీడలు అందరు అడాలి అనే ఉద్దేశ్యంతో మాజీ ఎంపీ భూమా నాగిరెడ్డి సొంత స్థలం ఇచ్చి ఎంపీ నిధులతో బిబిఆర్ ఇండోర్ స్టేడియం నిర్మించారన్నారు. మాజీ ఎమ్మెల్యే శోభానాగిరెడ్డి జయంతి సందర్భంగా ఈ ఏడాది జిల్లాస్థాయి షటిల్ టోర్నమెంటు 60 టీమ్‌లతో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే ఏడాది షటిల్ టోర్నమెంటుతో పాటు అన్నిక్రీడలు రాష్ట్రస్తాయిలో నిర్వహిస్తామని క్రీడాకారులకు అన్ని వసతులు కల్పిస్తామని ఆమె హామి ఇచ్చారు. అనంతరం భూమా విఖ్యాత్‌రెడ్డి, భార్గవ్‌రాం నాయుడులు షటిల్ ఆట అడి టోర్నమెంటును ప్రారంభించారు. ఈకార్యక్రమంలో లాయర్లు శివప్రసాద్‌రావు, సుబ్బయ్య, ఓబులేసు, శ్రీనివాసులు, మాజీ కోచ్‌లు రంగారెడ్డి,ఉశేని, క్రీడాకోచ్‌లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు అభివృద్ధి కోసం అందరం కలిసి పనిచేయాలి..

- వైసీపీని వీడి టిడిపిలో చేరిన.. సీనియర్ నాయకుడు దేవా

కర్నూలు న్యూసిటి, డిసెంబరు 15, ప్రభాతవార్తః
కర్నూలు అభివృద్ధి కోసం అందరం కలిసి కట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజీ భరత్ అన్నారు. నగరంలోని 48వ వార్డుకు చెందిన సీనియర్ నేత దేవా, ఆయన సోదరుడు శ్యాంలు తమ బృందంతో కలిసి వైసీపీని వీడి మౌర్యా ఇన్‌లో టీజీ భరత్ సమక్షంలో టిడిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టీజీ భరత్ వీరికి కండువావేసి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా టీజీ మాట్లాడుతూ వైసీపీలోకి వెళ్లిన ఏడాదిలోపే మళ్లీ టిడిపిలోకి రావడం సంతోషకరమన్నారు. కొన్ని కారణాల వల్ల పార్టీని వీడిన దేవా మళ్లీ వాస్తవాలు తెలుసుకుని సొంత గూటికి

రావడం మంచి పరిణామం అన్నారు. అనంతరం పార్టీలో చేరిన దేవా మాట్లాడుతూ వైసీపీ వల్ల ప్రజలకు నష్టం తప్ప లాభం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో టీజీ భరత్ అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. పార్టీలో చేరినలో శ్రీను, లక్ష్మన్న, పెద్ద శేషన్న, యుగంధర్, దేవరాజు, దీవన్న, కృష్ణ అయూబ్ బాషా, నాగేంద్ర, మహేష్, అజయ్, పాల్, ఆంజనేయులు, రాముడులు ఉన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాసమూర్తి, నగర అధ్యక్షులు నాగరాజుయాదవ్, టిడిపి సీనియర్ నేత మన్సూర్, అలీఖాన్, టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు రాజ్ కుమార్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నకిలీ ధృవపత్రాల కేసులో.. డాక్యుమెంట్ రైటర్ అరెస్ట్

బేతంచెర్ల,డిసెంబర్15,ప్రభాతవార్త:
పట్టణంలోని మరాఠీ శేఖర్ అనే వ్యక్తి ఇంటి పై నకిలీ ధృవపత్రాలను సృష్టించి లోన్ తీసుకున్న కేసులో డాక్యుమెంట్ రైటర్ సుబ్రహ్మణ్యాన్ని శు క్రవారం అరెస్ట్‌చేసినట్లు ఎస్ఐ శివశంకర్‌నాయక్ తెలిపారు. వివరాల మేరకు మరాఠీ శేఖర్ ఇంటిని సు బ్రహ్మణ్యం,అతని సోదరుడు జగదీష్‌లు అద్దె పేరుతో ఇంటిని తీసుకుని నివాసముంటున్నారు. ఆ ఇంటి పై జగదీష్ భార్య రేణుక పేరుతో నకిలీ ధృవపత్రాలను సృష్టించి స్థానిక ఆశీర్వాద్ మైక్రో ఫైనాన్స్ నందు లోన్ తీసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న బాధితుడు ఫిర్యాదు మేరకు గతంలో కేసు నమోదైంది. ఇందులో సుబ్రహ్మణ్యాన్ని అరెస్ట్‌చేసి కోర్టులో హాజరుపరచగా కోర్టు ఆదేశాలతో రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

టిడిపి తీర్థం పుచ్చుకున్న రామిరెడ్డి తనయులు

- చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరిక..
- నియోజకవర్గంలో టిడిపి జెండా పాతుతామన్న రాఘవేంద్రరెడ్డి

మం త్రాలయం,డిసెంబర్ 15,ప్రభాతవార్త:
మాజీ కెడిసిసి ఛైర్మెన్ నల్లగొను రామిరెడ్డి తనయులు రాఘవేంద్రరెడ్డి,రఘునాథ్‌రెడ్డి,రామకృష్ణారెడ్డిలు శుక్రవారంటిడిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు,రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు,జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు,రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మంత్రాలయం ఇంఛార్జ్ తిక్కారెడ్డి సమక్షంలో వీరు టిడిపి పార్టీలో చేరారు. రాష్ట్ర రాజధాని అయిన అమరావతిలో వీరుటిడిపి పార్టీలో చేరారు. చంద్రబాబు స్వయంగా వీరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో మంత్రాలయం నియోజకవర్గంలో టిడిపిని గెలిపించి,టిడిపి జెండాను పాతుతామని రాఘవేంద్రరెడ్డి అన్నారు.

అంగన్వాడి టీచర్ల సమస్యలను పరిష్కరించాలి.

: అంగన్వాడి కార్యకర్తలకు సంఘీభావం తెలియజేసిన మాజీ మంత్రి ఏరాస్ ప్రతాపరెడ్డి.

2లో

ఆత్మకూరు డిసెంబర్15 ప్రభాతవార్త
శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో అంగన్వాడి కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి టిడిపి నాయకులు ఏరాస్ ప్రతాపరెడ్డి శుక్రవారం అంగన్వాడీ కార్యకర్తల నిరసన శిబిరానికి వెళ్లి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము అంగన్వాడీ కార్యకర్తలను సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టడం తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ ఉద్యోగాలతో సమానంగా పని చేయించుకుంటూ అంగన్వాడీలకు కనీస వేతనాలు అమలు చేయకపోవడం బాధాకరం అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంగన్వాడీ కార్యకర్తలను అన్ని రకాలుగా..

ఎన్నికల ముందు అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- అంగన్‌వాడీల సమ్మెకు సంఘీభావం తెలిపిన ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ, బిజెపి నాయకులు

ఆలూరు,డిసెంబరు 15,ప్రభాతవార్త
ఎన్నికల హామీలో భాగంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి,మండల నాయకులు షాకీర్‌లు అన్నారు. ఆలూరులో నాల్గోరోజు అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ నిరవధిక సమ్మెలో కదం తొక్కుతూ ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు బాలరం గమ్మ అధ్యక్షతన గ్రామ పురవీధుల గూండా తహశీల్దార్ కార్యాలయానికి భారీ ర్యాలీగా వెళ్లి నిరసన చేపట్టి ఎన్నికల డిటి గూండాల నాయక్,ఆర్ఐ బసవన్నగౌడ్‌లకు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చమని అడుగుతున్నాము తప్ప ఎలాంటి గొంతెమ్మ కోరికలు కోరడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26వేలు,ఉద్యోగ భద్రత, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, మినీ అంగన్ వాడీలను మెయిన్ అంగన్‌వాడీలో చేర్చాలని, వర్కర్లు, హెల్పర్లకు పదోన్నతులు ఇవ్వాలని, వైఎస్సార్ సంపూర్ణ పోషణలో ఉండే వస్తువులు నాణ్యతమైనవి అందించి లబ్దిదారులకు న్యాయం చేయాలని, వంటగ్యాస్, కూరగాయలు ఇతర అనేకఖర్చులు అంగన్‌వాడీ కార్యకర్తల జీతం నుండే పెడుతున్నారన్నారు. అంగన్‌వాడీల సమ్మె శిబిరానికి ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ, బిజెపి నాయకులు రవీంద్రరావు, చిదానంద, అంబన్నలు పాల్గొని అంగన్‌వాడీలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సుజాతమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన కోరికలు తీర్చలేని ప్రభుత్వం అణచివేతకు గురి చేయడం ప్రభుత్వ అవివేకమన్నారు. మహిళా శక్తికి వైకాపా ప్రభుత్వం మట్టి కావల్సిందేనని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ నాయకులు భారతి, లక్ష్మి, సుజాత, సరస్వతీ, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సమ్మెపై ప్రభుత్వం ఉక్కుపాదం..

(మొదటి పేజీ తరువాయి) : తమ డిమాండ్ల కోసం ప్రజాస్వామ్య బద్ధంగా అంగన్‌వాడీలు చేసే సమ్మెకు ఇప్పటి వరకు అన్ని వర్గాల నుంచి మద్దతు లభించింది.. అయితే సమ్మె పేరిట వీరంతా అంగన్‌వాడీ కేంద్రాలకు తాళాలు వేసేశారు.. లోపలున్న పౌష్టికాహారం పంపిణీని నిలిపిఏసేసారు.. దీంతో అంగన్‌వాడీల తీరుపై సమాజంలోని వివిధ వర్గాలు, రాజకీయ పార్టీలు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసాయి.. జిల్లాలోని సుమారు 5వేలకు పైగానే ఉంటున్న అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా తల్లి, పిల్లల ఆరోగ్యంగా ఉండే పలు కార్యక్రమాలను అమలు చేస్తోంది.. ఈ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు, బాలింతకలు, పిల్లలకు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని సరఫరా చేస్తోంది.. పాల ప్యాకెట్లు కూడా వీరి ద్వారానే పంపిణీ చేస్తోంది.. అలాగే పిల్లలకు కోడిగుడ్లను కూడా అందిస్తోంది.. ఇందుకోసం అంగన్‌వాడీ కేంద్రాలకు జిల్లా నుండి నేరుగా పౌష్టికాహారం, పాలప్యాకెట్లు, కోడిగుడ్లు సరఫరా అవుతాయి.. రోజువారీగా వీటిని అంగన్‌వాడీ కార్యకర్తలు ఎంపిక చేసిన లబ్దిదారులకు పంపిణీ చేయాలి.. ఇంతవరకు ఈ విధుల్లో వీరు నిబద్ధతతోనే పనిచేసారు.

అంగవాడీల సమ్మె బాట:

కాగా గత నాలుగు రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె బాట పట్టారు.. ఇందుకు ప్రధాన కారణం గతంలో జగన్ పాదయాత్ర సందర్భంగా తమకిచ్చిన హామీ మేరకు వేతనాల్ని పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.. తెలంగాణ కంటే నెలవారీ అదనంగా వేయి రూపాయలు ఇవ్వాలని న్యాయస్థానం సూచనల మేరకు తమకు గ్రాడ్యూటీ చెలిం చాలని అంగన్‌వాడీలు సమ్మెకు దిగారు.. అయితే సమ్మె పేరిట విధులకు గైర్హాజరు కావడంతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలకు తాళాలు వేసేశారు..

కేంద్రాల తాళలు పగులగొట్టి తెరిపించారు:

తమ సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు సంబంధించి తాళాలు వేసి మూసిన కేంద్రాలను తెరిపించాలని అధికారులకు ఆదేశించారు.. దీంతో శుక్రవారం తాహశీల్దార్ రుద్రగౌడ్, సచివాలయ సిబ్బంది, సూపర్‌వైజర్, రక్షణ సిబ్బందితో కలసి అంగన్‌వాడీ కేంద్రాలకు వేసిన తాళాలను పగులగొట్టి పిల్లలకు పౌష్టికాహారం అందించే దిశగా ఏర్పాటు చేసారు..జిల్లాలో మూత పడిన అన్ని అంగన్‌వాడీ కేంద్రాలను అధికారులు తెరిపించారు.. ఇందులో భాగంగా కోసిగి మండలంలో ఉన్న 69 అంగన్‌వాడీ కేంద్రాలు తెరుచుకున్నాయి.. రెవెన్యూ, పోలీసు, గ్రామ పంచాయతీ, సచివాలయ ఉద్యోగులకు ఈ అంగన్‌వాడీ నిర్వహణ బాధ్యతలను అప్పగించారు.. ఇప్పటికే తాళాలు పగులగొట్టి అందులో ఉన్న బియ్యం, పప్పులు, నూనెలు వంటి వివరాలను సూపర్‌వైజర్ ద్వారా నమోదు చేసుకున్నారు.. ఒక్కొక్క అంగన్‌వాడీ కేంద్రానికి ఒక సచివాలయ ఉద్యోగిని ఇంచార్జీగా నియమించారు.. అలాగే పిల్లలను ఈ కేంద్రాలకు తీసుకొచ్చే బాధ్యతను డ్వాక్రా యానిమేటర్లకు అప్పగించారు.. అంతేకాక పిల్లలకు విద్య, పౌష్టికాహారం అందించేందుకు గ్రామ వాలంటీర్ల సహకారం తీసుకుంటున్నారు.. ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రాలకు సమీపంలో ఉండే ప్రభుత్వ పాఠశాలల్లో తాత్కాలికంగా పౌష్టికాహారం వండే ఏర్పాట్లు చేసారు.. సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల సమస్యను పక్కన పెట్టి వారు లేకుండానే ఈ కేంద్రాల నిర్వహణకు పటిష్టమైన చర్యలను ప్రభుత్వం చేపట్టింది..

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ నేతలు:

సమస్యలు పరిష్కరించకుండా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా అంగన్‌వాడీ వర్కర్లను బెదిరించడం తొలగిస్తామని హెచ్చరించడం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంపై అంగన్‌వాడీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు.. ఉద్యమాన్ని ఉధృతం చేస్తామే తప్పా వెనక్కి తగ్గేది లేదని సిఐటియు నాయకులు చెబుతున్నారు..తాళాలు పగులగొట్టి కేంద్రంలోనికి వెళ్లితే పనులు సక్రమంగా జరుగుతాయన్నారు.. కేంద్రానికి భద్రతతో వేసిన తాళాలు పగులగొట్టి నాసిరకం తాళాలు వేయడం వల్ల దొంగతనాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, కేంద్రంలోని రికార్డులు పోతే పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆవేదన వ్యక్తం చేసారు.. ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను పరిష్క రించకోకపోతే జరిగే పరిణామాలకు ప్రభుత్వమే సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు..

ఎస్సీ వర్గీకరణ సాధిస్తాం

కర్నూలు డిసెంబరు 15,ప్రభాతవార్త : ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు పోరాటం ఆగదని మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై కే విశ్వనాథ్ అన్నారు శుక్రవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మహాజన సోషలిస్ట్ పార్టీ. ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం సి క్యాంప్ డ్రైవర్స్ అసోసియేషన్ భవనంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పరమేష్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు విశ్వనాథ్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ కోసం నిరంతరం ఉద్యమాల నిలుస్తున్నామని నవంబరు 18న మందకృష్ణ మాదిగ గారు నిర్వించిన మాదిగల విశ్వరూప మహా మహాసభను నిర్వహించామని ఈ ఈ మహాసభకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరై ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది కేంద్ర ప్రభుత్వంపై మాకి పూర్తి విశ్వాసం ఉందని ఆయన అన్నారు అనంతరం మాదిగ రిజర్వేషన్ పోరాటం సమితి . మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులుగా రెడ్డి పోగు భాస్కర్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా సుభాష్ చంద్రబోస్ మాదిగ ఎన్నికయ్యారు వీరికి ఉద్యోగ విద్యార్థి ఎమ్మార్పీఎస్ నాయకులు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాదిగ కళా మండలి రాష్ట్ర అధ్యక్షులు రెడ్డిపోగు విజయ్ కుమార్ మాదిగ,ఆనంద్ మాదిగ, ఆంధ్రయ మాదిగ, గాది లింగప్ప మాదిగ, దుర్గప్ప మాదిగ,సూరి మాదిగ పాముల కుమార్ మాదిగ చైతన్య ఆనంద్. ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు సత్య మాదిగ మాదిగ జిల్లావ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీమా పాలసీలపై అవగాహన పెంపొందించుకొని సద్వినియోగం చేసుకోవాలి

కర్నూలు డిసెంబరు 15,ప్రభాతవార్త : సమాజంలో ప్రతి ఒక్కరూ బీమా పాలసీలపై అవగాహన పెంపొందించుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ కోరారు. నగరంలోని జిల్లా సంబంధాల శాఖ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన జర్నలిస్టులకు సంబంధించి ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా ఆక్సిడెంట్ భీమా పాలసీలను, క్యూ ఆర్ కార్డులను అందజేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి జయమ్మ ,ఐపిబి మేనేజర్ మహమ్మద్ అజీజ్ భాష, ఫోటో వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మీసాల రామస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ విదేశాలతో పోస్తే పోలిస్తే మన దేశంలో బీమాలపై ప్రజల్లో అవగాహన తక్కువగా ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరూ హెల్త్ ఇన్సూరెన్స్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ డెత్ ఇన్సూరెన్స్ వంటి బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని సమాజంలో ఎంతో కీలకమైన బాధ్యతలు పోషిస్తున్న జర్నలిస్టులకు తన వంతుగా పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ప్రమాద బీమా పత్రాలను అందజేస్తున్నట్లు వివరించారు. దీనివల్ల భీమా తీసుకున్న జర్నలిస్టులు ప్రమాదానికి గురైతే లక్ష రూపాయల వరకు, దురదృష్టవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల వరకు భీమా పరిహారం అందుతుందని చెప్పారు. ప్రపంచీకరణ, పట్టణీకరణ, మారిన జీవనశైలిజ్ విచ్చలవిడిగా వినియోగిస్తున్న రసాయిక మందులు తో పండించిన ఆహార ఉత్పత్తులు తినడం వల్ల షుగర్ బీపీ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో పాటు ప్రమాదకరమైన క్యాన్సర్ వ్యాధులు ఇటీవల కాలంలో ఎక్కువగా వస్తున్నాయని చెప్పారు .ఇలాంటి వ్యాధులు వచ్చినప్పుడు కార్పొరేట్ హాస్పిటల్లో చికిత్స పొందాలంటే ఖర్చు లక్షల్లో ఉంటుందనిజ్ ఇది అందరూ భరించే పరిస్థితిలో లేరని చెప్పారు. అలాంటి వారికి ఆరోగ్య భీమా పథకం వరంల పనిచేస్తుందని వివరించారు, ప్రపంచ దేశాలకు దీటుగా మనదేశంలో కార్పొరేట్ హాస్పిటల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని ఇలాంటి వ్యాధి కైనా చికిత్స అవకాశాలు ఉన్నాయని చెప్పారు. కానీ ఆర్థికంగా వెనుకబడిన వారు కార్పొరేట్ హాస్పిటల్ లో ప్రమాదకర వ్యాధులకు చికిత్స పొందలేరని అలాంటివారికి బీమా పథకాలు ఎంతో తోడ్పాటును అందిస్తాయని చెప్పారు. క్యాన్సర్ లాంటి వ్యాధిని మొదటి దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేసే అవకాశం ఉందని తెలిపారు. యాక్సిడెంట్ బీమా లాంటి పథకాలు దురదృష్టవశాత్తు ఎవరైనా ఆక్సిడెంట్ లో మృతిచెందితే వారి కుటుంబాలకి కొండంత అండగా భీమా పరిహారం ఉపయోగపడుతుందని వివరించారు. అందుకే ప్రతి ఒక్కరూ భీమా పథకాలను తీసుకొని ధీమాగా జీవించాలని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ కోరారు.

సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం కొనసాగుతుంది

పత్తికొండ,డిసెంబర్15,ప్రభాతవార్త:

అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరిం చేంతవరకు పోరాటం కొనసాగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచం ద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్యలు అన్నారు.నాగులు రోజులుగా అంగన్‌వాడీలు వర్కర్స్ అండ్ హెల్పర్స్ చేస్తున్న సమ్మెకు వారు శుక్రవారం దీక్ష శిబిరానికి వెళ్లి తమ సంఘీభావాన్ని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారన్నారు.సమ్మెను నిర్వీర్యం చేయడానికి సచివాలయ సిబ్బంది ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల తెరిపిస్తున్నారని ఇది ఎంతమాత్రం సబబుకాదని వారన్నారు.జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్‌వాడీ కార్యకర్తలకు తెలంగాణ రాష్ట్రంలో కన్నా ఎక్కువ జీతం ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక దాన్ని తుంగలో తొక్కారన్నారు.జగన్ పాదయాత్రలో అంగన్‌వాడీ టీచర్లు,ఆయాల సమస్యలను పరిష్కరిస్తామని ఒకసారి చాన్స్ ఇవ్వడంటూ అధికారంలోకి వచ్చాక వాటిని గాలికివదిలేశారన్నారు.సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం వారికి గ్రాట్యూటీ అమలు చేయాలని,అంగన్‌వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,అర్హులైన ఆయాలకు పదోన్నతి కల్పించాలని,రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు చెల్లించాలని,చనిపోయిన అంగన్‌వాడీ కార్యకర్తల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అంగన్‌వాడీలను సమస్యలను పరిష్కరించకుంటే వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని వారన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్,పీహెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు గురుదాస్,ఏఐటీయుసీ నాయకులు రంగన్న,మాదన్న తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి టీచర్ల సమస్యలనుపరిష్కరించాలి.

(మొదటి పేజీ తరువాయి) :

ఆదుకుంటామని హామీ ఇచ్చారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం చాలా బాధాకరమని అన్నారు. భవిష్యత్తులో జనసేన, తెలుగుదేశం పార్టీల ప్రభుత్వం ఏర్పడుతుందని తప్పనిసరిగా అంగన్వాడీ కార్యకర్తలకు తమ ప్రభుత్వంలో న్యాయం జరిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ కే అధినేత రాఘవరెడ్డి, నూర్ అహ్మద్, జనార్దన్ రెడ్డి, మస్తాన్, ఇందిరేశ్వరం చంద్రశేఖర్ రెడ్డి,తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు

నందికొట్కూరు,డిసెంబర్ 15,ప్రభాతవార్త: మండల పరిధిలోని శివపురం గూడెంలోని ప్రభుత్వ గిరిజన పాఠశాల నందు విద్యార్థులకు ఆత్మకూరు టీబి యూనిట్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో టీబి సూపర్వైజర్ చెరుకు రవికుమార్ మాట్లాడుతు క్షయ వ్యాధి లక్షణాలను వివరించారు. 15 రోజులకు మించి దగ్గు, జ్వరం, ఆకలి, మందగించడం, బరువు తగ్గడం లక్షణాలు కనిపించిన వవెంటనే క్షయ వ్యాదిగా అనుమానింఇ వైద్యులను సంధ్రించాలని ఆయన తెలిపారు. పిల్లల్లో ముఖ్యంగా పోషకాహార లోపం వలన క్షయ వ్యాధి వచ్చే అవకాశాలు ఉన్నాయని సూచించారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమని అందుకు ఆటలు, వ్యాయామం, యోగా చేయాలని సూచించారు. ఈ ప్రధానోపాధ్యాయులు వీరన్న, వైద్య సిబ్బంది ఎమ్.ఎల్.హెచ్.పి.తిరుమల, హెల్త్ అసిస్టెంట్ సుదర్శనమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని కుట్రలు పడినా టిడిపి గెలుపును ఆపలేరు

కర్నూలు న్యూసిటి, డిసెంబరు 15, ప్రభాతవార్తః ఎన్ని కుట్రలు చేసినా వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపును ఏవరు అపలేరని తెలుగుదేశం పార్టీ బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వర్‌యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఒంగోలు జిల్లా అధ్యక్షులు బాలాజీ యాదవ్, మాధవనాయుడు, నాగరాజు, సాయి, మనోహర్, టిడిపి నాయకులతో కలిసి ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం పూర్తిగా అధోగతిపాలయిందన్నారు. అరాచకత్వాలు, అక్రమణలలతో పరిపాలన నడుస్తుందన్నారు. రాష్ట్రంలో దుర్మార్గాలను ప్రశ్నిస్తున్నటువంటి బలహీనవర్గాల నాయకులపై అక్రమ కేసులు బనాయించి నోరు నొక్కె పరిస్థితి ఈరాష్ట్రంలో నెలకొందన్నారు. ప్రజలు మీ కళ్లిబొల్లి మాటలను నమ్మేపరిస్థితుల్లో లేరని టిడిపి ప్రభుత్వ హాయాంలో 48 శాతం సంక్షేమ పథకాలు అమలుచేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడుది అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే రాష్ట్రం ఎనలేని అభివృద్ధి చేయడం తధ్యమన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వనరులను పెంచి తెలుగుదేశం పార్టీ సంక్షేమ ఫలాలను అందిస్తుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా రేపు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీని కైవసం చేసుకొని టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. వైసీపీ నాయకులకు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

అక్రమ మద్యంపై సెబ్ పోలీసుల దాడులు

ఆదోనిటౌన్, డిసెంబర్15, ప్రభాతవార్త; అక్రమ మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతామని సెబ్ సీఐ హరిక్రిష్ణ పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఉంచి అక్రమ మద్యం సరఫరా జరగకుండా చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు. ఈ మేరకు పట్టణంలోని బసాపురం క్రాస్ రోడ్డు వద్ద ఆదోని పట్టణానికి చెందిన బోయ సూర్య, బోయ నరసింహులు మోటార్‌సైకిల్‌పై అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తూ పట్టుబడ్డారని సెబ్ సీఐ హరిక్రిష్ణ శుక్రవారం విలేకరులకు తెలిపారు. వారి వద్ద నుంచి 22 మద్యం బాక్సులను, మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు చెప్పారు. వారిద్దరిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని చెప్పారు. అక్రమంగా కర్ణాటక మద్యాన్ని, నాటుసారాను తరలించినా, అమ్మినా అలాంటివారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లోసెబ్ ఎస్ఐలు శివప్రసాద్, డీటీఎఫ ఎస్ఐ స్వామినాథన్, సిబ్బంది ఉన్నారు.

4వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల ఆర్తనాదాలు

ఆదోనిలీగల్, డిసెంబర్15, ప్రభాతవార్త; తమ న్యాయమైన సమస్యలనుపరిష్కరించాలంటూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీలు ఆదోనిలో చేపట్టిన సమ్మె శుక్రవారానికి 4వ రోజుకు చేరుకుంది. స్థానిక అంబేడ్కర్ విగ్రహం ముందు చేపట్టిన సమ్మె అనంతరం పలువురు అంగన్‌వాడీల సమ్మెకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. జనసేన నాయకులు మల్లప్ప, కాంగ్రెస్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్, నీలకంఠప్పలు మాట్లాడారు. ప్రభుత్వానికి అంగన్‌వాడీల సమస్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. చాలీచాలని వేతనాలతో అంగన్‌వాడీలు బతుకుతున్నారని, వారికి కనీస వేతనం అందించాలని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తమ సంపూర్ణ మద్దతు అంగన్‌వాడీలకు ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు ఏఐటీయూసీ, సీఐటీయూసీ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీగా నల్ల దుస్తులు ధరించి నిరసన ర్యాలీలు చేపట్టారు. ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు అజయ్‌బాబు, కల్లుబావిరాజులు మాట్లాడారు. ర్యాలీగా వెళ్లి అంగన్‌వాడీలు సబ్‌కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం అందజేశారు. తహసీల్దార్ వెంకటలక్ష్మి, కోర్టు కార్యాలయం, మున్సిపల్ కమిషనర్ కార్యాయలంకు వెళ్లి తమ సమస్యలపై వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా నాయకురాళ్లు వెంకటమ్మ, మహానందరెడ్డి, జానకి, శారద, ప్రభావతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్‌లు పాల్గొని తమదైన శైలిలో మాట్లాడారు.

టిటిడిపి అధ్యక్షురాలుగా నందమూరి సుహాసినిని నియమించాలి

హోళగుంద,డిసెంబరు 15,ప్రభాతవార్త : తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలుగా నందమూరి వారసురాలు టైగర్ హరికృష్ణ కుమార్తె నందమూరి సుహాసినిని నియమించాలని మండల యూత్ నాయకుడు మంజునాథ్‌గౌడ్ తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడును కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరికి ఈ పార్టీ అధ్యక్షత్వాన్ని అప్పగించినా వాళ్లు పార్టీని మోసగించి పోవడం తప్ప పార్టీ బలోపేతానికి కృషి చేయలేదన్నారు. ప్రస్తుత తరుణంలో టిటిడిపి బలోపేతం కావాలంటే నందమూరి వంశానికి చెందిన సుహాసినిని అధ్యక్షురాలిగా నియమించాలన్నారు.

అంగన్‌వాడీ టీచర్లు తహశీల్దార్ కార్యాలయానికి తాళం

ఆస్పరి,డిసెంబరు 15,ప్రభాతవార్త : అంగన్‌వాడీ టీచర్లు ఆయాలు చేస్తున్న సమ్మెను భంగం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని సమస్యల పరిష్కారానికి అంగన్‌వాడీలు సమ్మె చేసి ఆందోళన బాట పట్టగా ప్రభుత్వం మాత్రం వారి సమస్యలను పరిష్కరించకుండ అంగన్‌వాడీ సెంటర్లకు వేసిన తాళాలను అధికారులతో పగలగొట్టి సమ్మెను విజయవంతం కాకుండా అడ్డుకుంటుందని అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షురాలు జ్యోతి అన్నారు. ఆస్పరిలోని 3,5సెంటర్లు,చిరుమాన్‌దొడ్డి గ్రామంలోని సెంటర్ శుక్రవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విఆర్ఓ, సచివాలయ సిబ్బంది అంగన్‌వాడీ సెంటర్లకు వేసిన తాళాలను పగలగొట్టారు. సమాచారం తెలుసుకున్న అంగన్‌వాడీ టీచర్లు,ఆయాలు తహశీల్దార్ కార్యాలయానికి తాళం వేసి బైఠాయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమకు ఏమాత్రం సమాచారం ఇవ్వకుండ వేసిన తాళాలు ఎలా పగలగొడతారని అధికారులను ప్రశ్నించారు. తమను అడిగితే తామే వచ్చి తాళాలు తెరుస్తామని అలాకాకుండ దౌర్జన్యం చేయడంపై మండిపడ్డారు. తమ సమక్షంలో విఆర్ఓలు తాళాలు తెరవాల్సి ఉండగా వారి ఒక్కరే వెళ్లి సెంటర్లు తాళాలు పగలగొట్టి తెరిపించడం సబబు కాదన్నారు. తహశీల్దార్ కార్యాలయానికి విఆర్ఓలను పిలిపించి మాట్లాడాలని డిమాండ్ చేశారు. ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు జోక్యం చేసుకుని వారికి నచ్చకపోవడంతో సమస్య సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ సమితి సభ్యులు సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు,సిపిఐ తాలుక నాయకులు నాగేంద్ర, మండల కార్యదర్శి విరుపాక్షి,ఏఐటియుసి మండల కార్యదర్శి కృష్ణమూర్తి,అంగన్‌వాడీ వర్కర్స్ , హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు జయలక్ష్మి,విశ్వకుమారి,రాధమ్మ, ప్రమీలమ్మ,బేగం,లత,సరోజమ్మ పాల్గొన్నారు.

ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు

ఆత్మకూరు డిసెంబర్15 ప్రభాతవార్త :

శ్రీశైలం నియోజకవర్గ ప్రజలు అనారోగ్యంతో ఎవరు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో నియోజకవర్గ ఇన్చార్జి తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదివారం కర్నూల్ పట్టణ మెడికల్. డెంటల్ స్పెషలిస్ట్ యాజమాన్యం డాక్టర్.సుద్దల శ్రీనివాసులు మరియు డాక్టర్ సంతోషి లక్ష్మి తో చర్చించి నియోజకవర్గం ఆత్మకూరు ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ ప్రాంగణం లో దంతాల వ్యాధులకు సంబందించిన ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారన్నారు,ఈ యొక్క క్యాంప్ కి ముఖ్య అతిథి శ్రీశైలం నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మరియు క్లస్టర్ ఇంఛార్జి శాబుద్దిన్ రిబ్బన్ కట్ ప్రారంభిస్తారు అని అన్నారు. రిబ్బన్ కట్ చేసి , ఈ సందర్భంగా మాట్లాడుతూ క్యాంప్ లో దంతాల వ్యాధి కి సంబందించిన సమస్యలు ప్రతేక్యంగా చూడబడునని, పుచ్చిపోయిన పళ్లకు, ఎత్తు మరియు వంకర పళ్లు ఉన్నవారికి,చిగుళ్ల వ్యాధి ఉన్నవారికి,దవడ, ఏముకల సమస్యల వారికి, పళ్ల మీద గారాలు ఉన్నవారికి,జ్ఞాన దంతల సమస్యలకు, పళ్లు జివ్వమని లాగే వారికి, పరీక్షించేదరు. ఈ యొక్క క్యాంప్ లో ప్రముఖ దంత వైద్య నిపుణులు రూట్ కెనాల్ స్పెషలిస్ట్ గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్.సంతోషి లక్ష్మి స్వయంగా దంత వ్యాధి గ్రస్తులను పరీక్షిస్తారు. శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఏర్పాటు చేసిన రక్త నాళాల క్యాంప్ ను ఆత్మకూరు పట్టణ మరియు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నట్లు తెలిపారు.ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా, మూర్తుజా వలీ, సయ్యద్, నాగరత్నం, సాయిదత్తు తదితరులు పాల్గొన్నారు

22న టెంకాయల వేలంపాట

గడివేముల, డిసెంబర్15, ప్రభాతవార్త; మండలకేంద్రమైన గడివేములలో వెలిసిన శ్రీ మూలపెద్దమ్మ తల్లి దేవస్థానంలో టెంకాయలు, పూలు పూల దండలు అమ్ముకునేందుకు ఒక సంవత్సరంకు గానూ ఈనెల 22వ తేదీన ఉదయం 10 గంటలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ చిన్నన్న, ఆలయ ఈఓ మోహన్ తెలిపారు. శుక్రవారం వారు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ వేలం హిందూ దేవదాయ ధర్మాదాయ శాఖ చట్టం 30/87 మేరకు నిర్వహించబడుతుందని, ప్రతి పాటదారుడు రూ.10 వేలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలన్నారు. దేవస్థానంకు పాత బకాయిలు ఉన్న వారు గానీ, దేవస్థానంపై దావాలు వేసిన వారు గానీ పాటలో పాల్గొనరాదన్నారు. పాట పూర్తి అయిన వెంటనే హెచ్చు పాటదారుని డిపాజిట్ తప్పా మిగతా వారి డిపాజిట్‌లను తిరిగి వాపసు ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఎల్లార్తిలో సిసిరోడ్డు పనులు

హోళగుంద,డిసెంబరు 15,ప్రభాతవార్త : మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో సర్పంచ్ కురువ చాముండేశ్వరి ఆధ్వర్యంలో స్థానిక కన్నడ పాఠశాల నుండి కొళి రామలింగమ్మ ఇంటి వరకు సిసిరోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. వైసిపి యువ నాయకులు దర్గప్ప,ఎస్‌కె గిరిలు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ

తహసీల్దార్ కార్యాలయం ఎదుట మోకాళ్ల పై నిరసన

ఉయ్యాలవాడ, డిసెంబర్15, ప్రభాతవార్త: ఉయ్యాలవాడ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం అంగన్‌వాడీ కార్యకర్తలు తమ డిమాండ్లను పరిష్కరించాలని మోకాళ్ల పై నిలబడి నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చాలని లేకపోతే ఈ దీక్షలకు ఇంకా ఉధృతం చేస్తామని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు తెలిపారు.వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నో హామీలు ఇచ్చిందన్నారు.కాని అధికారంలోకి వచ్చిన తరువాత అంగన్‌వాడీ వర్కర్స్ పడుతున్న కష్టాలను పట్టించుకోకుండా గాలికి వదిలేశారన్నారు.నిత్యవసర సరుకులు రోజు రోజుకు పెరుగుతున్నాయని,కేంద్రాలను నడపడం కష్టంగా ఉందన్నారు.ఇకనైనా తమ బాధలను రాష్ట్ర ప్రభుత్వం పెద్దమనస్సు చేసుకుని తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మోకాళ్ల పై నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవో నంబర్ 21 రద్దుకై ఉద్యమించండి

బేతంచెర్ల, డిసెంబర్15, ప్రభాతవార్త: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా జీవో నంబర్ 21ని తీసుకువచ్చాయని వాటిని రద్దు చేసేందుకు అన్ని కార్మిక సంఘాలు ఉద్యమించాలని లారీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వై.బి.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శు క్రవారం స్థానిక సీఐటీయు కార్యాలయం నందు సీఐటీయు పట్టణ కార్యదర్శి సంజీవ నాయుడు అధ్యక్షతన ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది.రవాణా రంగంలో పనిచేసే కార్మికులకు ఇబ్బందికరంగా మారే జీవో నంబర్ 21ని రద్దు చేయడంతోపాటు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ట్రాన్స్‌పోర్ట్ రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కార్మికులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు.రవాణా రంగం పై దేశంలో దాదాపు 50 లక్షల మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారని ప్రస్తుత జీవోలతో కార్మిక కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని వాటిని రద్దుచేసేందుకు ప్రభుత్వాల పై ఒత్తి తెచ్చే విధంగా ఉద్యమించాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ కమిటీ సభ్యులు కె.శ్రీనివాసులు, మద్దిలేటిస్వామి,వెంకటేష్ నాయక్,పుల్లన్న నాయక్,రాములు,మధు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం

చాగలమర్రి, డిసెంబర్15, ప్రభాతవార్త: 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎం.ఎస్.అన్సర్ బాషా తెలిపారు.శుక్రవారం కోటగడ్డ కాలనీలోని 226వ బూత్‌లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి ప్రయోజనం చేకూరేలా మేనిఫెస్టో తయారు చేశారన్నారు.యువతకు ఉపాధి,పేద ప్రజలకు సంక్షమ పథకాలు అందేలా చూస్తామన్నారు.వైసీపీ నవరత్న పథకాలు అందరికి అందలేదని కొందరికి మాత్రమే లబ్ది చేకూరిందని వివరించారు.కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు ముల్లా షబూల్,క్లస్టర్ ఇన్‌చార్జ్ ముల్లా అజీమ్,ప్రచార కార్యదర్శి ముల్లా గఫార్,టీడీపీ నాయకులు జహీర్,మహమ్మద్ రఫి,జయరాముడు,షాకీర్ బాషా,బాషా,వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్ట రిత్యా నేరం

కొత్తపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త: బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమని యం.పి.డి.ఓ.మేరీ, ఏరియా కో-ఆర్డినేటర్ పుల్లయ్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో 200 మంది మహిళలతో మహిళా సమైఖ్య కార్యాలయం నుండి గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమని, లింగ వివక్ష అనేది ఉండకూడదని స్త్రీ పురుషులు సమానమేనని చిన్న వయస్సు ఆడపిల్లలకు వివాహాలు చేయడం వలన సమస్యలు వస్తాయని అలా కాకుండా వారిని బాగా చదివించి అన్ని రంగాలలో రాణించేలా వారిని తీర్చిదిద్దాలని వారు తల్లిదండ్రులకు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిసిలు రత్నకుమారి, శివుడు, గోపాల్, చిన్నమూర్తుజా, రామకృష్ణుడు, బాలరాజు, వివోఏలు ప్రసన్న, మౌలాబి, గోపి,కృష్ణగౌడ్, రవి, మాధవి, సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలు తెరచేందుకు చర్యలు

-మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల బాధ్యతలు జిఎంఎస్‌కెలకు అప్పగించాం...

వెల్దుర్తి, డిసెంబర్15, ప్రభాతవార్త : అంగన్‌వాడీ కేంద్రాలను తెరచేందుకు చర్యలు మండల అధికారులు చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండల తహశీల్దార్ శివరాముడు,ఎంపిడిఓ శ్రీనివాసరావు,సిడిపిఓ లూక్,సూపర్‌వైజర్లు,సచివాలయం సిబ్బందితో కలిసి పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాలను శుక్రవారం తెరిపించారు.అంగన్‌వాడీ కేంద్రాలకు తాళాలు ఉండడంతో వాటిని గ్రామసేవకుల చేత పగులగొట్టించారు.మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామ సచివాలయం అధికారులు అంగన్‌వాడీ కేంద్రాలను తెరిపించారు. తెరచుకున్న కేంద్రాలను గ్రామసచివాలయంలో పనిచేస్తున్న జిఎంఎస్‌కెలకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాకలెక్టర్ జి.సృజన ఆదేశాల మేరకు తాము ఈ చర్యలు తీసుకున్నామన్నారు.రేపటి నుంచిజిఎంఎస్‌కెలుఅంగన్‌వాడీకేంద్రాలను చూసుకుంటారన్నారు.

రాఘవేంద్రరెడ్డి పార్టీవీడితే వైసిపికి నష్టంలేదు

పెద్దకడబూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త: వాల్మీకి నేత,మాధవరం రామిరెండ్డి తనయులు రాఘవేంద్రరెడ్డి,రఘునాథ్‌రెడ్డి,రామకృష్ణారెడ్డిలు ఇన్నిరోజులు వైసిపిలో ఉంటూ ఎన్నికల ముందు టిడిపి టికెట్ ఆశించి పార్టీ మారితే వైసిపికి నష్టం లేదని వాల్మీకులంతా ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి వెంటే ఉంటారని వచ్చేఎన్నికల్లో బాలనాగిరెడ్డి గెలుపును ఎవరూ అడ్డుకోలేరని బాపులదొడ్డి వైసిపి నేత,బోయ డీలర్ మహదేవ్ శుక్రవారం అన్నారు.మంత్రాలయం నియోజకవర్గంలో మెజార్టీ వాల్మీకులు ఎంఎల్‌ఏ వెంటే ఉన్నారని రాఘవేంద్రరెడ్డి కుటుంబ సభ్యులకు పార్టీ చేసిన ద్రోహం ప్రజలకు చెప్పాలన్నారు.టిడిపి టికెట్ కోసం తిక్కారెడ్డితో పాటు వాల్మీకులు ఉలిగయ్య, రామిరెడ్డి,ముత్తురెడ్డి పోటీలో ఉండగా రాఘవేంద్రరెడ్డికి టికెట్ ఎలా వస్తుందంటూ ప్రశ్నించారు.వాల్మీకులఅభివృద్ధి కొరకు కృషిచేస్తున్న బాలనాగిరెడ్డికే తమ మద్దతు ఉంటుందన్నారు.

డి.ఏ.వి.పాఠశాల విద్యార్థులు ర్యాలి

శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్15, ప్రభాతవార్త : పిల్లలు బడికి-పెద్దలు పనికి అనే కార్యక్రమంపై శుక్రవారంనాడు శ్రీశైలంప్రాజెక్టు కాలనీలో ఏపిజేన్‌కో ఆధ్వర్యంలో నడుపబడుతున్న డి.ఏ.వి.పాఠశాల స్కూలు విధ్యార్థులు పెద్ద సంఖ్యాలో ర్యాలి నిర్వహించి స్థానిక బస్టాండు సెంటర్ నందు మానవహారం నిర్వహించారు.శ్రీశైలం మండలం ఎంఈఓ అధికారుల ఆదేశానుసారంతో ర్యాలి,మానవహారంను నిర్వహిచడం జరిగింది. ఏంఈఓ కరీముల్లా,మరియు శుక్రనాయక్, డి.ఏ.వి.పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ టి.కోటేశ్వరరావు,ఉ పాధ్యాయిని,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం ఆగదు..!

ఆలూరు, డిసెంబరు 15, ప్రభాతవార్త : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం అయ్యేం తవరకు తమ పోరాటం ఆగదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణస్వా మి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నియంత పాలన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని,సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26వేలు పెంచాలని,ఉద్యోగభద్రత,పిఎఫ్, ఈఎస్‌ఐ కల్పించాలనే డిమాండ్లతో ప్రభుత్వాన్ని కోరినందుకు అరెస్టులు,కేసులు బనాయిస్తూ సమ్మెలోకి వెళ్లగా శుక్రవారం పట్టపగలు ప్రభుత్వ ఆదేశాలతో రెవెన్యూ,సచివాలయ,ఐసిడిఎస్ అధికారులతో అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టడం అమానుషమన్నారు. రాష్ట్రంలో వివిధ రంగాల కార్మిక,కర్షకుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. బెదిరింపులు,దాడులు,కేసులకు భయపడే ప్రసక్తే లేదని ఆయన పేర్కొన్నారు.

అంగన్వాడీలకు టిడిపి అండగా ఉంటుంది

నందికొట్కూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త: తమ సమస్యల పరిష్కారం కోసం గత నాలుగు రోజులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోక పోవడం ధుర్మార్గమని వారి సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు తెలుగుదేం పార్టీ అండగా ఉంటుందని నియోజకవర్గం టిడిపి అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి తెలిపారు. శుక్రవారం సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అంగన్వాడీలు కోరుతున్నారని కనీస వేతనం రూ.26వేలు, గ్రాట్యూటి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారని వాటిని తప్ప ప్రభుత్వానికి పైసా ఖర్చులేని వాటిని అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆయన విమర్శించారు. 2024లో టిడిపి అధికారం చేపట్టడం ఖాయమని అంగన్వాడీల సమస్యలను చంద్రబాబునాయుడు పరిష్కారిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసి సెల్ అధ్యక్షులు వేణుగోపాల్, వార్డు ఇన్‌చార్జీలు వడ్డే శ్రీనువాసులు, శ్రీకాంత్‌గౌడ్, ముజీబుర్‌అహ్మద్,తెలుగు యువత అధ్యక్షులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కార్యకర్తలు ఉద్యమాన్ని ఉధృచేపట్టేందుకు శ్రీకారం చుట్టారు

పగిడ్యాల, డిశంబరు 15, ప్రభాతవార్త : అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్స్ ఉద్యమాన్ని ఉధృతం చేపట్టేందుకు శ్రీకారం చుట్టారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్‌అండ్ హెల్పర్స్ గత మూడు రోజులుగా సమస్యలను పరిష్కరించాలనీ నిరసన దీక్షలు చేపట్టినా ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడంతో నాల్గవరోజు అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్స్ కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. బస్టాండులో మానవహారం చేపట్టారు. అక్కడినుంచి ర్యాలీగా వచ్చిన వారు మండల అభివృద్ధి అధికారి బివి.రమణకు దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలనీ కోరుతూ ఆయనకు డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రం సమర్పించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్‌అనేకపర్యాయాలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఇంతవరకుపరిష్కారం చేయనందున రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడివర్కర్స్‌అండ్ హెల్పర్స్‌యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సమ్మెబాట పట్టడం జరిగిందన్నారు.అయినా ప్రభుత్వ స్పందించకపోవడం విచారకరమన్నారు. అంగన్వాడి వర్కర్స్ ఆండ్ హెల్పర్స్‌సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు వారు చేపట్టేబోయే అందోళన కార్యక్రమానికి తమ సంపూర్ణమద్దతు వుంటుందనీ భాస్కరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్‌ఆండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాల్లు కుర్షిద్‌బీ, సాజిదాబేగం, పద్మ, రాములమ్మ, ప్రభావతమ్మ, అంగన్వాడివర్కర్స్‌ఆండ్ హెల్పర్స్, కెవిపిఎస్ నాయకురాలు గంధం ఉశేనమ్మ పాల్గొన్నారు.

సర్ధార్ వల్లభాయ్ పటేల్ సేవలు మరువలేనివి

హొళగుంద, డిసెంబరు 15, ప్రభాతవార్త : ఉక్కుమనిషిగా పేరుగాంచిన సర్ధార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం అమానుల్లా అన్నారు. శుక్రవారం సర్ధార్ వల్లభాయ్ పటేల్ 73వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ,స్వాతంత్ర్య సమరయోధుడు,రాజ్యాంగ హక్కుల కమిటీ చైర్మన్, భారతరత్న,దివంగత కాంగ్రెస్ నేత సర్ధార్ వల్లభాయ్ పటేల్ దేశానికి ఎనలేని సేవలు చేశారన్నారు. వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్యం లభించిన తర్వాత అనేక సంస్థానాలను దేశంలో విలీనం చేయడానికి కృషి చేశారని అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మంత్రి మండలిలో హోం మంత్రి,ఉప ప్రధాని పదవులు చేపట్టారన్నారు. 1931లో కరాచీలో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారని,స్వాతంత్ర్యం వచ్చాక రాజ్యాంగ రచనకు ఏర్పడిన కమిటీకి సహకారం అందించారన్నారు. సర్ధార్ వల్లభాయ్ పటేల్ సేవలను గుర్తించి భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న బిరుదును ప్రకటించిందన్నారు. అలాగే ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి సందర్భంగా నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పరసప్ప,చాకలి వెంకటేష్,బోయ సుధాకర్,కరిడి వెంకటేష్,రాజు, బోయ మల్లేష్,బోయ సిద్దమల్ల, ఎరుకుల బసవ,కురువ నాగరాజు,ముస్తఫా,హసేన్,మురళీ,వడ్డే భీమ,బోయ రామదాసు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి

:-టిటిడి పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డి

మంత్రాలయం, డిసెంబర్ 15, ప్రభాతవార్త: క్రీడలు మనిషికి మానసిక ఉల్లాసాన్నిస్తాయని టిటిడి పాలక మండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో బొంబాయి శివ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవ సోదరుల పవిత్ర పర్వదినమైన క్రిస్మస్ సందర్భ ంగా ఈ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.క్రీడాపోటీల్లో గెలుపు,ఓటములు సమానంగా స్వీకరించా లన్నారు.ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో వ్యవహరించాలని కోరారు.అంతకుముందు సీతారామిరెడ్డికి వైసిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం రిబ్బన్ కత్తిరించి ఈ పోటీలను ప్రారంభం చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి,పెట్రోల్ బంక్ శీను,సర్పంచ్ భీమయ్య,రిటైర్డ్ తహశిల్దార్ వర్మ,సిఐ శ్రీనివాసులు,ఏఎస్‌ఐ ఆనంద్‌రెడ్డి,వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర,ఉప సర్పంచ్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను రద్దు చేయాలి

దేవనకొండ, డిసెంబరు 15, ప్రభాతవార్త : కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను రద్దు చేసి తక్షణమే ప్రత్యేక కరువు స్కాలర్‌షిప్ ద్వారా రూ.15వేలు ఇవ్వాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ శరత్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐఎస్‌ఎఫ్ ఆద్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఆర్ఐ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం కావడంతో కరువు, కాటకాలతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఉపాధి లభించక,ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని వారితో పాటు వారి యొక్క పిల్లలను కూడా తీసుకెళ్తున్నారని పిల్లలకు చదువుకోవాలని ఉన్నప్పటికీ వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు బాగోలేక చదువును మధ్యలోనే వదిలేసి బాల కార్మికులుగా చాలామంది విద్యార్థులు మారారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులు చదువుకునేందుకు సీజనల్ లేదా ప్రత్యేక వసతి గృహాలను ఏర్పాటు చేయాలని కోరారు. కరువు ప్రాంతాల్లో నివారణ చర్యలు చేపట్టేంతవరకు ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మధు,భాస్కర్,నాయకులు నరేష్,సురేంద్ర,విద్యార్థులు తదితరులున్నారు.

అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- అంగన్‌వాడీల నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు

ఆదోని రూరల్, డిసెంబరు 15, ప్రభాతవార్త : అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ బి నీలకంఠప్ప,కాంగ్రెస్ పార్టీ ఓబిసి కోఆర్డినేటర్, రాష్ట్ర నాయకులు,మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ దేవిశెట్టి ప్రకాష్‌లు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత నాలుగురోజుల నుండి అంగన్‌వాడీ వర్కర్లు చేస్తున్న నిరవధిక దీక్షలకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తమ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లకు జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని,ప్రమాద భీమా చెల్లించాలని,ఉద్యోగ విరమణ తర్వాత అంగన్‌వాడీ వర్కర్లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. సచివాలయ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ పాఠశాల అప్పచెప్పడం ఎంతవరకు న్యాయమన్నారు. 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలను వెంటనే తీరుస్తామన్నారు. అనంతరం పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే స్థానిక పార్టీ కార్యాలయంలో ఉక్కుమనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ 73వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు నూర్ అహ్మద్,పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి సాయినాథ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవిశెట్టి వీరేష్,శ్రీనాథ్,ఐఎన్‌టియుసి జయరాం, మద్దిలేటి,ఫరూక్,తాయన్న, హనుమంతు,ఆలూరు లక్షన్న తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరసనలు

కోడుమూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా నిరవదికంగా కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరసన కార్యక్రమాలు శుక్రవారం నాటికి నాల్గవ రోజుకి చేరుకున్నాయి. గత నాలుగు రోజులుగా అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెపై ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని స్థానిక మండల సిపిఐ కార్యదర్శి బి.రాజు ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించేంత వరకు సిపిఐ పార్టీ మద్దత్తు ఉంటుందన్నారు.గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీల సమస్యలను అన్నింటినీ పరిష్కరిస్తానని హామి ఇచ్చారని, అయితే ఆ హామీ అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం తుంగలో తొక్కిందని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలకు అంగన్‌వాడీలతో వెట్టిచాకిరీ చేయించుకోవడం తప్ప అంగన్‌వాడీల సంక్షేమాన్ని మాత్రం వైకాపా ప్రభుత్వం విస్మరించిందన్నారు. అందుకే అంగన్‌వాడీల సమస్యలను పరిష్కారం చేసేవరకు వారి పోరాటానికి సిపిఐ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు గఫార్‌మియ్యా,మోహన్,బజ్జీల వీరన్న,అంగన్‌వాడీల యూనియన్ నాయకులు సూలమ్మ,విజయభారతి, రిజియా, సువాసిని,సిపిఐ నాయకులు శేషు,మునుస్వామి తదితరులు పాల్గొన్నారు.

కడుపు నిండి కాదు.. కడుపు కాలి బయటకు వచ్చాం...

మిడుతూరు, డిసెంబర్15, ప్రభాతవార్త; కడుపు నిండి కాదు కడుపు కాలి బయటికి వచ్చామని మీరు మాట ఇచ్చిన కనీస చిన్న కోరికలు అమలు పరచడానికి ప్రయత్నించకుండా, మాపై వివిధ రూపాల్లో వివిధ పద్ధతుల ద్వారా సమ్మెను బలహీన పరచడానికి ప్రభుత్వం విఫలయత్నం చేస్తుందని అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు, ప్రజాసంఘాల నాయకులు వాపోయారు. మిడుతూరులో ప్రజా సంఘాల నాయకులు పకీర్‌సాహెబ్, ఓబులేష్, అంగనన్‌ఆడీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బమ్మ, లక్ష్మికుమారిల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం నాలుగోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పలుచోట్ల అంగనన్‌ఆడీ సెంటర్‌ల తాళాలు పగలగొట్టడం పద్ధతి కాదన్నారు. ఇలాంటి సూచనలు, సలహాలు ఇచ్చిన వారికి కూడా భవిషయత్‌లో మా పరిస్థితిలాంటిది ఎదుర్కో తప్పదని వారన్నారు. శాంతియుతంగా తాము చేస్తున్న సమ్మెను అణిచివేసేందుకు గ్రామ సచివాలయ ఉద్యోగులను ఉసిగొలిపి మాలోమాకు విబేధాలు సృష్టించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని వారన్నారు. సీఎం జగన్ ఇచ్చిన హామీలను మాత్రమే నెరవేర్చాలంటూ తాము డిమాండ్ చేస్తున్నామని, కనీసం వేతనాలు ఇతర డిమాండ్లు నెరవేర్చేవరకు వివిధ రూపాల్లో సమ్మెను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. అంగన్‌వాడీ సెంటర్‌లకు తాళాలు వేయడం వల్ల సెంటర్ల సమీపంలో ఉన్న చిన్నారులకు ఈ సమస్యపై అవగాహన లేని వయస్సు కనుక విషయం తెలియని పిల్లలు సెంటర్‌ల వద్ద కూర్చొని ఆడుకోవడం కనిపించింది. ఈ సందర్భంగా సమస్యలను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీడీఓ నాగశేషాలరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటశివుడు, లింగస్వామి, సైదాబీ, రమణమ్మ, శేషమ్మ, రాణి, కమల, కార్తీకేయని తదితరులు పాల్గొన్నారు.

గుడిసెల్లో నివాసముండే వారికి దుప్పట్ల పంపిణీ

కోవెలకుంట్ల, డిశంబరు 15, ప్రభాతవార్త : మనముకు మన పెద్దల అస్థిని ఇచ్చారు అనేకాదు ముఖ్యము దానిని ఎలా సద్వినియోగము చేస్తున గనము ఎంత మంది పేదలకు సహాయం చేశామన్నదే ముఖ్యం అలాంటి పనిని సన్నిధి రాదాకృష్ణమూర్తి ఇచ్చిన అస్థిని పదిలంగా కాపాడుతునే అయన పేరును చెడపకుండా పదిమంది అనాదలకు, బీదలకు చేయూత ఇస్తున్న సన్నధి చంద్రశేఖరు చక్కని ఉదాహరణ.వివరాలలోకి వెల్లితే సన్నిధి రా

టీడీపీ ప్రమాదబీమా నగదు అందజేత

డోన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్

బేతంచెర్ల,డిసెంబర్15,ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆర్ బుక్కాపురానికి చెందిన నాగార్జున గత ఆరు నెలల క్రితం మృతి చెందగా టీడీపీ ప్రమాదబీమా కింద మంజూరైన నగదును డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి శుక్రవారం నాయకులతో కలిసి కుటుంబానికి అందజేయడం జరిగింది. ముందుగా నాగార్జున చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబానికి అన్ని వేళల టీడీపీ అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. ఆయనతోపాటు టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య, ఎస్టీసెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్, టీడీపీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్, గౌతమ్ కుమార్‌రెడ్డి, తిరుమలేష్ చౌదరి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వరరెడ్డి, కౌన్సిలర్ అంజి, సర్పంచ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వచ్చేది..మన ప్రభుత్వమే..!

- ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ

ఆలూరు,డిసెంబరు 15,ప్రభాతవార్త : రానున్న 2024 ఎన్నికల్లో అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తధ్యమని ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపంలో ఆలూరు నియోజకవర్గ తెదేపా విస్తృతస్థాయి సమావేశం ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల వైకాపా పాలనలో రాష్ట్రాన్ని సిఎం జగన్ అధోగతి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా నియంత పాలన చేస్తున్నారని ప్రశ్నించిన వారిపై దాడులు, కేసులు పెడుతూ భయపెడుతున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి రాష్ట్రప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. రాబోయేది తమ ప్రభుత్వమేనని కావున తెదేపా కార్యకర్తలు, నాయకులు ఎవ్వరు అధైర్య పడవద్దన్నారు. రానున్న 2024ఎన్నికల్లో అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తధ్యమని ఆమె జోస్యం చెప్పారు. తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ప్రజల కోసం ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసు కెళ్లాలని ఆమె కార్యకర్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల కన్వినర్లు అశోక్‌యాదవ్, డాక్టర్ తిప్పయ్య, నాయకులు నారాయణరెడ్డి, చిన్నహ్యాట శేషగిరి, రఘుప్రసాద్‌రెడ్డి, హెబ్బటం విష్ణువర్ధన్‌రెడ్డి, రామలింగారెడ్డి, మీనాక్షి నాయుడు, తెదేపా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

అసైన్డ్ భూములపై పూర్తి హక్కు మీదే : యంయల్ఎ

14గ్రామాలోకి 687మందికి పట్టాలు పంపిణీ

నంద్యాల, డిశంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చిన పిదప మన ముఖ్యమంత్రలి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిడికెట్ పట్టాలకు భూహక్కు పట్టాలను వాటిపై పూర్తి హక్కు కల్పించి పేదలకు వరాన్ని అందిస్తున్నాడని పాణ్యం ఎంఎల్ఎ కాటసానిరాంభూపాల్‌రెడ్డి అన్నారు. 2003 సంవత్సరములో పేదలకు పంపిణీ చేసిన డికెట్ పట్టాలను శుక్రవారము పాణ్యంలోని వైసిపి కార్యాలయంలో యాజమాన్యపు హక్కులతో కూడాన పట్టాలను అందించారు. జ ఈసందర్భముగా అయన మాట్లాడుతూ నిన్నటి వరకు మీకు ఇచ్చిన డికెట్ పట్టాలపై మీకు పూర్తి హక్కు ఏందేది కాదని చెప్పారు. అయితే మన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవ తీసుకుని భూయాజమాణ్య హక్కు చట్టమును తీసుకురావడము మీకు వరముగా మారిందని చెప్పారు. అందులో బాగంగనే 174గ్రామాలకు సంబందించిన 687 మంది లబ్దిదారులకు 1207.63 ఎకరాలను మీకు హక్కు కల్పిస్తున్నామని చెప్పారు. ఇక నుండి ప్రభుత్వానికి ఎలాంటి హక్కు లేదు కాని మీకు ఈ భూములపై పూర్తి హక్కు ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అదికారులు, ప్రజాప్రతినిదులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలు తెదేపాకు మరోసారి గుణపాఠం చెబుతారు..!

కర్నూలు రూరల్,డిసెంబరు 15,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రజలు 2024ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మరోసారి గుణపాఠం చెబుతారని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. శుక్రవారం స్థాంటనపురం నందు స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైజూస్ అనే ఒక మంచి కంపెనీ నుండి సిఎం జగన్ ట్యాబ్‌లు ఏర్పాటు చేసి పేద పిల్లలు చదువుతున్న ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులు సాంకేతికంగా అభివృద్ధి చెందడానికి మరియు కరోనా సమయంలో వారి విద్యాసంవత్సరాన్ని నష్టపోకుండ ఆన్‌లైన్ ద్వారా పాఠ్యాంశాలు నేర్చుకునే విధంగా సిఎం చర్యలు చేపడితే దీన్ని చంద్రబాబు ఎల్లో మీడియా ద్వారా విషపురాతలు రాసి ప్రజలను అసహనానికి గురి చేస్తున్నారన్నారు. బైజూస్ సంస్థ అంతర్జాతీయంగా మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్న సంస్థ అని ఆ సంస్థ ద్వారా సాంకేతిక విద్యను అందచేస్తుంటే ఓర్వలేని చంద్రబాబు నాయుడు ఒకసారేమో ట్యాబ్‌లు రిపేరి అయ్యాయని మరొకసారి ట్యాబ్‌లు వాడడం వల్ల విద్యార్థులకు ఎటువంటి ఉపయోగం లేదని రాయిస్తారని దీనిలో ఏది నిజమో ఏది అపద్ధమో అతనికే తెలియాలన్నారు. అలాగే ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడం వలన తెలుగు సంస్కృతి దెబ్బతింటుందని ఆయన ఏకంగా కోర్టులకు వెళ్లిన సందర్భాలు కూడా ఉన్నాయని దీన్నిబట్టి చూస్తే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం, ట్యాబ్‌ల ద్వారా సాంకేతిక విద్యను చదువుకోవడం ఇష్టం లేకనే ఇదంతా ఎల్లో మీడియా ద్వారా అభివృద్ధికి వ్యతిరేకంగా తనకు ఏది తోస్తే అది రాయిస్తున్నారని మండిపడ్డారు. కరోనా లాంటి కష్ట సమయంలో కూడా సిఎం జగన్ ప్రజలకు సంక్షేమ పథకాలు అందచేస్తుంటే ఆయన ఏమైనా సొంత డబ్బులిస్తున్నాడా..?ప్రభుత్వంవే కదా..?అని విమర్శించారని మరి చంద్రబాబు సిఎంగా ఉన్నప్పుడు ఇన్ని సంక్షేమ పథకాలు ప్రభుత్వ సొమ్మును ఎందుకు పేదలకు పంచలేదని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు పాలనలో కేవలం కొన్ని కమిటీల దళారి వ్యవస్థ బాగుపడింది తప్ప రాష్ట్రంలో నిజమైన అర్హత ఉండి ఆర్థిక సహాయం అందుకోవాలలి న వారు నష్టపోయారన్నా రు. 14ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి ప్రజలకు నువ్వేమి మం చి చేశావని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబును న మ్మే పరిస్థితిలో లేరన్నారు. రాష్ట్ర అభివృద్ధికి పాటుపడ కుండ పాలన చేసినందుకే 2019 ఎన్నికల్లో ప్రజలు ఆయనకు గుణపాఠం చెప్పి పదవి నుంచి దింపేశారని ఇది తెదేపా గుర్తుంచుకోవాలన్నారు. 2024 ఎన్నికల్లో కూడా మరొకసారి తెదేపాకు ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. దమ్ముంటే పొత్తులు లేకుండ జగన్‌మోహన్‌రెడ్డిపై పోటీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల జడ్‌పిటిసి ప్రసన్న కుమార్, గార్గేయపురం వైసిపి సీనియర్ నాయకులు ఏసేపు, వైసిపి మండల కన్వినర్ పసుపల భాష, గార్గేయపురం ఉప సర్పంచ్ కౌశిక్‌రెడ్డి, దిగువపాడు వైసిపి నాయకులు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో సేవ చేయాలి - జేసీ ఎన్.మౌర్య

కర్నూలు, డిసెంబరు 15, ప్రభాతవార్త : యువత పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడిచి రాష్ట్రానికి దేశానికి తమ వంతు సేవ చేయాలని జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య పేర్కొన్నారు. శుక్రవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మన తెలుగు ప్రజల ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములును ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు, నేటి యువత పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడిచి రాష్ట్రానికి దేశానికి తమ వంతు సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను సైతం అర్పించిన అమరజీవి త్యాగం మరువలేనిదని జేసీ పేర్కొన్నారు, డిఆర్ఓ కె మధుసూదన్ రావు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16 న మద్రాసు నందు గురవయ్య మరియు మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించారన్నారు. ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని. పొట్టి శ్రీరాములు గాంధీజీ స్ఫూర్తితో సబర్మతి ఆశ్రమంలో చేరి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించిన దేశ భక్తుడన్నారు. శ్రీరాములు వంటి పదకొండు మంది అనుచరులు ఉంటే నేను ఒక సంవత్సరంలో స్వాతంత్ర్యం పొందుతానని గాంధీజీ వ్యాఖ్యానించినట్లు కూడా చెప్తూ ఉంటారని పేర్కొన్నారు. ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు మద్రాసులో 1952 అక్టోబర్ 19న నిరాహారదీక్ష ప్రారంభించారని, ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనలో 1952 డిసెంబర్ 15న అసువులు బాసారని తెలిపారు. ఆంధ్రుల కోసం ఆయన చేసిన త్యాగానికి గాను ఆయనకు అమరజీవి బిరుదు ఇచ్చారని డిఆర్ఓ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి వెంకట లక్ష్మమ్మ కలెక్టరేట్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మా నిరుపేద కుటుంబాలను ఆదుకోండి స్వామి

శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబర్15,ప్రభాతవార్త : రెక్క అడితే కాని డోక్క అడని కుటుంబాలను ఆదుకోండి స్వామి అంటూ శ్రీశైలదేవస్థానం ఈఓ పెద్దిరాజును శుక్రవారంనాడు శ్రీశైలంలో భ్రమరాంబా అతిదిగృహం వద్ద ఐ.ఎఫ్.టి.యు ఉమ్మడి జిల్లాల ఆధ్యక్షులు వై.అశీర్వాదం, డి.అచ్చయ్యలతో కలసి నిరుపేదలైన 40 కుటుంబాలు వినతిపత్రంను అందజేసారు. శ్రీశైలం రహదారి గుండా ముఖద్వారం వద్ద రెగిపండ్లు, యలకాయలు, మామిడి పండ్లు, ఉసిరికాయలు, అరటిపండ్లు, రకరకాల సీజనల్ పండ్లు అమ్ముకుని జీవనం సాగిస్తున్న మాకు ట్రాపిక్ అంతరాయం కలుగుతుందని అటవిశాఖ అదికారులు అక్కడి నుండి తోలగించడంతో మా పేద కుటుంబాలు రోడ్డున పడ్డాయని తమ అవేదనను వెల్లబుచ్చుకున్నారు. ఎన్నో ఎండ్ల నుండి ఈ సీజనల్ పండ్లు అమ్ముకుంటూ తమ కుటుంబాలను నెట్టుకోని వస్తున్నామన్నారు. సమస్యను తెలుసుకున్న ఈఓ పెద్దిరాజు స్పదించి తమకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అటవిశాఖ అధికారులతో మాట్లడటం జరుగుతుందని హమీ ఇచ్చారు. ట్రాపిక్ అంతరాయం లేకుండా ఉండే ప్రాంతాలను అటవిశాఖ వారితో కలసి పరిశీలన చేసి అనువైన చోట అవకాశం కల్పించడం జరుగుతుందని చెప్పారు. అదే విధంగా స్థానిక అటవిశాఖ సబ్ డి.ఎఫ్.ఓ రాంసింగ్‌ను కలసి తాము పండ్లను అమ్ముకోనుటకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతూ వినతిపత్రం అందజేసారు. ఈ విషయంపై సబ్ డి.ఎఫ్.ఓ స్పదించి తమ ఉన్నాతాదికారులకు తెలియపరచి సమస్య పరిస్కారం కోరకు ప్రయత్నం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు మండల కార్యదర్శి పి.మల్లికార్జున, డి.నాగేశ్వరరావు, వేంకటేశ్వర్లు, రాణి, బాస్కర్, పిచ్చయ్య, లక్ష్మిదేవి, గంగమ్మ, పార్వతి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్ అడ్మిషన్‌లకు దరఖాస్తులు - కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు, డిసెంబరు 15, ప్రభాతవార్త : కోరుకొండ సైనిక్ స్కూల్ లో 2024-25 విద్యా సంవత్సరం లో 6,9 తరగతుల్లో అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రబుత్వ విద్యా మంత్రిత్వ శాఖ కు సంబంధించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో 2024 జనవరి 21 తేదీ న ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ నిర్వహించనున్నారని ఆమె తెలిపారు.. ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు 31-3- 2024 నాటికి 10 నుండి 12 ఏళ్ల మధ్యలోనూ, తొమ్మిదవ తరగతిలో ప్రవేశం కొరకు 31-3- 2024 నాటికి 13 నుండి 15 ఏళ్ల మధ్యలోనూ వయసు కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు.. ఈనెల 16వ తేదీ లోపు దరఖాస్తులు ఆన్లైన్ లో సమర్పించుకోవాలన్నారు.. ఇతర వివరాలకు సంబంధిత వెబ్సైట్ లను సందర్శించవచ్చని కలెక్టర్ ఈ ప్రకటన ద్వారా తెలియచేశారు..

రీసర్వే కార్యక్రమాన్ని పాడిగించాలి

హొళగుంద,డిసెంబరు 15,ప్రభాతవార్త : మండలంలోని గజ్జహళ్లి గ్రామంలో భూ హక్కు..భూ రక్ష(రీసర్వే) కార్యక్రమాన్ని పొడిగించాలని గ్రామ రైతులు అధికారులకు విన్నవించారు. శుక్రవారం వారు మాట్లాడుతూ వరికోతల పనులు ప్రారంభం కావడంతో రైతులు బిజీగా ఉన్నారని అలాగే బెంగళూరు, గుంటూరు, హైదరాబాద్, బొంబాయి తదితర పట్టణాలకు వలస వెళ్లిన రైతులు అందుబాటులో లేకపోవడంతో రీసర్వే పనులు చేయించుకోలేకపోతున్నారన్నారు. అయితే అధికారులు మాత్రం రీసర్వే పనులకు గడువు ముగిసిందని చెప్పడంతో తీవ్ర ఇబ్బంది కలుగుతుందని కావున జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని గడువు పొడిగించాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి

బనగానపల్లెరూరల్, డిసెంబర్15,ప్రభాతవార్త: బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మరియు తెలుగుదేశంపార్టీ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్యల ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను శుక్రవారం బీసీ రాజారెడ్డి కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగానే పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేయడంతో మన రాష్ట్రాన్ని సాధించడం జరిగిందన్నారు. అదే విధంగా మన తెలుగువారిని మద్రాస్ వాళ్లు చాలా చులకనగా చూసేవారని అది సహించక తెలుగువారి కోసం ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టిశ్రీరాములు నిరాహార దీక్ష చేపట్టడం జరిగిందని తెలిపారు. అటువంటి మహానీయునికి రెండు తెలుగు రాష్ట్రాలు, కేంద్రం నందు ప్రభుత్వం నందు స్మృతివనాలు ఏర్పాటు చేసి ఆయనకు ప్రతి సంవత్సరం ఘనంగా జయంతి మరియు వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించాలని బీసీ రాజారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లాయర్ నాగేంద్రారెడ్డి, టీడీపీ నాయకులు బత్తుల భాస్కర్‌రెడ్డి, కోశాధికారి ఖాదర్, ఆర్యవైశ్య ప్రముఖులు కాసుల జంగంశెట్టి, బచ్చు భాస్కర్, రామగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తేదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీలకు న్యాయం చేస్తాం

వెలుగోడు,డిసెంబర్ 15,ప్రభాతవార్త: గత నాలుగు రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు మరియు హెల్పర్స్ తమ న్యాయ సమ్మతమైన కోరికల సాధన కోసం చేపట్టిన సమ్మెకు మాజి మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి మద్దతు ప్రకటించి సంఘీబావం తెలిపారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఆచరణకు సాధ్యంకానీ హామీలను ఇచ్చి వాటిని అమలు చేయడం విఫలమయ్యారని ఆయన పాలనలో ఆరాచకాలు, అరెస్టులు, అక్రమ కేసులు, బెదిరింపులతో భయభ్రాంతులకు గురి చేశారన్నారు. రాష్ట్ర పాలనపై అవగాహన లేకుండా పాలన చేస్తున్నారని, రాష్ట్ర సంపదను పెంచి సంక్షేమ పథకాలను, అభివృద్ధి జరగాలన్నారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కారించకుండా వైకాపా మంత్రులు, ఎమ్మేల్యే నోటికి వచ్చినట్లుగా మాట్లాడడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాఘవరెడ్డి, బోయరేవుల సర్పంచ్ పెద్దసోమన్న, జనార్ధనరెడిడ్డ, పరమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

ఆదోని రూరల్,డిసెంబరు 15,ప్రభాతవార్త : ప్రధానమంత్రి విశ్వకర్మ కౌశల్ పథకాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టారమేష్, ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు మలేకర్ శ్రీనివాసులు, బిజెపి ఆదోని అసెంబ్లీ కోకన్వినర్ నాగరాజుగౌడ్‌లు ప్రజలను కోరారు. శుక్రవారం వికసిత భారత్ సంకల్పయాత్ర 11వ రోజు మండల పరిధిలోని జాలిమంచి, పాండవగల్లు గ్రామాల్లో జరిగింది. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు కేంద్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరించారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ 18సాంప్రదాయ కులవృత్తుల వారికి ఆర్థిక తోడ్పాటును చేకూర్చి, ఉపాధి చేకూర్చాలనే సంకల్పంతో నరేంద్రమోడీ సారథ్యంలోని కేంద్రప్రభుత్వం పిఎం విశ్వకర్మ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా వడ్రంగి, కార్పెంటర్లు, తాపీ పనిచేసే వారు ,నాయీబ్రాహ్మణ ,విశ్వకర్మ, చర్మకారులు, చేపలు పట్టేవారు, బుట్టలు అల్లేవారు, పడవలు తయారు చేసే వారు, పూసలు తయారు చేసే వారు, టైలరింగ్ తదితర సాంప్రదాయ కుల వృత్తులు చేసే వారికి లబ్ది చేకూరుతుందన్నారు. ఈ పథకంలో లబ్ది పొందాలంటే కామన్ సర్వీస్ సెంటర్(సిఎస్‌సి)లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ పథకంలో అర్హత సాధించిన వారికి 7రోజుల పాటు ట్రైనింగ్ ఇచ్చి దినసరి వేతనం రూ.500లు కూడా ఇస్తారన్నారు. ట్రైనింగ్ అనంతరం రూ.15వేలు విలువ చేసే పనిముట్లను అందచేస్తారన్నారు. అనంతరం మొదటి దశలో బ్యాంకు ద్వారా రూ.1లక్ష రుణ సదుపాయాన్ని ఈ పథకం కింద చేకూర్చడం జరుగుతుందన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వంకు సంబంధించిన నూతన క్యాలెండర్లను ఆవిష్కరించడం జరిగింది. వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఒకవైపు అంగన్వాడీలు ధర్నా - మరో వైపు కేంద్రాల తాళాలు ధ్వంసం

నందికొట్కూరు,డిసెంబర్ 15,ప్రభాతవార్త: ఒక వైపు అంగన్వాడీ కేంద్రాలకు తాళాలు వేసి సమస్యలు పరిష్కారించాలని అంగన్వాడీ వర్కర్లు సమ్మె చేస్తుండగా మరో వైపు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది అంగన్వాడీ కేంద్రాల తాళాలను పగులగొట్టి కేంద్రాలను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం అంగన్వాడీల వర్కర్స్ మరియు హెల్పర్స్ నల్ల చీరలు ధరించి పట్టణంలో ర్యాలీ చేసి నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా సిఐటియు నాయకులు, యూనియన్ నాయకులు మాట్లాడుతు ప్రభుత్వం సమస్యలు పరిష్కారించకుండా నిరంకుశంగా అంగన్వాడీ కేంద్రాల తాళాలను పగులగొట్టి స్వాధీనం చేసుకోవడం నియంత పాలనను తలపిస్తున్నదని, ఖర్చులేని సమస్యలు పరిష్కారిస్తామని ప్రభుత్వం చెప్పడం వింతగా ఉందని ఇచ్చిన హామీ కనీస వేతనం రూ.26వేలు, గ్రాట్యూటి అమలు చేయాలని ప్రధాన డిమాండ్ అని వారు తెలిపారు. అంగన్వాడీలను ప్రభుత్వం పనులు చేయించుకోవడం తప్ప వారి సమస్యలపై చిత్తశుద్ధి లేదని నాయకులు విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైన స్పంధించి సమస్యలు పరిష్కారించాలని కోరుతు ఐసిడియస్ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి ధిష్టిబొమ్మను ధగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.నాగేశ్వరరావు, వేణుగోపాల్, మదార్‌భీ, శైలజ, అక్కమ్మ, రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

వైకాపా విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శిగా మాధూరిగౌడ్

నందికొట్కూరు,డిసెంబర్ 15,ప్రభాతవార్త: వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శిగా మాధూరి గౌడ్ (హిజ్రా)నియమితుల య్యారు. నందికొట్కూరు నియోజకవర్గంలోని వీప నగండ్ల గ్రామానికి చెందిన మాధూరిగౌడ్ (హిజ్రా)ఎం.ఎ.వరకు చదువు కొని విద్యార్థి సంఘాల లో చురుగ్గా పాల్గొని విద్యార్థుల సమస్యలపై పోరాడి మంచి గుర్తింపు పొందారు. గురువారం వైసిపి అధిష్టానం విద్యార్థి విభాగం కార్యదర్శిగా ఎంపిక చేయడంతో మాధూరిగౌడ్ మాట్లాడుతు పార్టీ అధిష్టానం నాపై నమ్మకంతో ఇచ్చిన ఈ భాధ్యతను సక్రమంగా నిర్వర్థించి, ప్రభుత్వం విద్యారంగం పట్ల చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్ళి వివరిస్తానని, రాబోయే 2024 ఎన్నికల్లో మళ్ళి వై.యస్.జగన్‌మోహాన్‌రెడ్డి అధికారం లోకి రావడానికి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు మరియు శావ్‌చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి నాయకత్వంలో కృషి చేస్తానని తెలిపారు. అలాగే సి.యం.వై.యస్.జగన్‌మోహాన్‌రెడ్డికి, బైరెడ్డి సిద్దార్థరెడ్డికి, రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు పానగంటి చైతన్యకు కృతజ్ఞతలు తెలిపారు.

తాళాలు పగులగొట్టి అంగన్‌వాడి సెంటర్‌లు స్వాధీనం

:-బాధ్యతలు సచివాలయ సిబ్బందికి అప్పగింత

పెద్దకడబూరు,డిసెంబర్ 15,ప్రభాతవార్త: అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయాలు తమ ఉద్యోగ భద్ర, జీతాల పెంపు వాటిపై గత మూడురోజులుగా విధులకు దుమ్మాకొట్టి సమ్మెలోకి వెళ్ళారు. దీంతో ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ప్రారంభించింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిడిఓ, సూపర్ వైజర్, పంచాయతీ కార్యదర్శిల అధ్వర్యంలో శుక్రవారం తాళాలు పగులగొట్టి అంగన్‌వాడి సెంటర్‌లను స్వాధీనం చేసుకున్నారు. అందులో ఉన్న స్టాకు వివరాలను రాసుకొని ఉన్నతాధికారులకు పంపించారు. అంగన్‌వాడి సమ్మె కారణంగా పౌష్టికాహారం అందకపోవడంతో వాటిని సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. వీటిని సూపర్‌వైజర్‌లు, ఎంపిడిఓలు దగ్గరుండి పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అధికారులు అంగన్‌వాడిలను ప్రారంభించే చర్యలు చేపట్టారు. మరోవైపు హక్కుల సాధనకై అంగన్‌వాడిలు దీక్షలో కూర్చొని ఆందోళన చేస్తున్నారు.

ఆసుపత్రిలో మినరల్ వాటర్ ప్లాంట్స్ ప్రారంభం

కర్నూలు అర్బన్, డిసెంబరు 15, ప్రభాతవార్తః కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చాల కాలంగా మంచినీరు కొరకు ఇబ్బంది పడుతున్న రోగులకు వారి సహాయకులకు వచ్చిన వారు మంచినీరు కొరకు బయటకు వెళ్లి డబ్బులు చెలించి మంచినీళ్లు కొనేవారు ఈ వాటర్ ప్లాంట్ల్ ద్వారా ఆ సమస్య కొంతవరకు తీరనుందని పేర్కొంటున్నారు. శుక్రవారం పలు విభాగాల్లో ఆర్వో ప్లాంట్లను ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.